


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం


ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 140 | శనివారం 24 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 140 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 SATURDAY January 2026 PAGES : 8 Rs :2-00

## దావోస్ నుంచి రాగానే పని మొదలుపెట్టిన చంద్రబాబు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని ఈ ఉదయం రాష్ట్రానికి చేరుకున్నారు. ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్న ఆయన విశ్రాంతి కూడా తీసుకోకుండానే పని మొదలుపెట్టారు. సచివాలయానికి వెళ్లి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం అధ్యక్షతన జరిగిన 233, 234వ ఎస్ఎల్‌బీసీ సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పురోగతి, రుణాల అమలు, బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా వార్షిక రుణ ప్రణాళిక అమలు పరిస్థితి, వ్యవసాయ రుణాలు, ఎంఎస్ఎంఈలకు అందుతున్న ఫైనాన్షియల్ సపోర్ట్?పై సీఎం సమీక్షించారు. ఇప్పటివరకు బ్యాంకులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల రుణాలు అందించినట్లు అధికారులు వివరించారు. అలాగే కౌలు రైతులకు రూ.1,490 కోట్ల మేర రుణాలు, ఎంఎస్?ఎంఈ రంగానికి రూ.95,714 కోట్ల రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమరావతిని ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టిసారించారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ (జదీణ) ఏర్పాటుపై బ్యాంకర్లతో సీఎం కీలక చర్చలు జరిపారు. పెట్టుబడులు, బ్యాంకింగ్ సేవలు, కార్పొరేట్ కార్యకలాపాలకు అమరావతిని కేంద్రంగా మార్చే దిశగా బ్యాంకులు సహకరించాలని సూచించారు. ఏపీ టిడ్కో రుణాలు, డ్వాక్రా సంఘాల బ్యాంక్ లింకేజీ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, స్టార్టప్‌లకు బ్యాంకుల మద్దతు వంటి అంశాలపై కూడా సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్?బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎంతో పాటు వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కేరళలో మార్పు అనివార్యం.. అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది: నరేంద్ర మోదీ

గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ

కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని

కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య



న్యూఢిల్లీ: గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు. కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్?డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్?డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యానించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్, రాధాకిషన్ రావులను కలిపి విచారిస్తున్న సిట్

### ఇద్దరినీ ఎదురెదురుగా కూర్చోబెట్టి క్రాస్ ఎగ్జామిన్ చేస్తున్నట్టు సమాచారం



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కేసులో బీఆర?స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ కొనసాగుతోంది. సిట్ అధికారులు జారీ చేసిన నోటీసుల మేరకు ఈ ఉదయం కేటీఆర్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్?కు చేరుకుని సిట్ ఎదుట హాజరయ్యారు. జాయింట్ సీపీ విజయ్?కుమార్, ఏసీపీ వెంకటగిరి ఆయనను ప్రశ్నిస్తున్నారు. ఈ విచారణకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే, ఈ కేసులో ఏ3గా ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావును కూడా సిట్ అధికారులు అదే పీఎస్?కు విచారణకు పిలిపించారు. ప్రస్తుతం కేటీఆర్, రాధాకిషన్ రావులను ఎదురెదురుగా కూర్చో బెట్టి క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్నట్లు సమాచారం. ఇదివరకు విచారణ సందర్భంగా "పెద్దాయన ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగింది" అంటూ రాధాకిషన్ రావు వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఆ 'పెద్దాయన' ఎవరు? ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన అసలు ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయి? అన్న దానిపై సిట్ అధికారులు లోతైన కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. ఇవాళ్టి విచారణలో బయటపడే అంశాల ఆధారంగా ఈ కేసు దిశ మారే అవకాశం ఉండటంతో, బీఆరస్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తదుపరి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయన్న దానిపై రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.

## సిరిసిల్ల కేంద్రంగా కేటీఆర్ అక్రమంగా ఫోన్లు ట్యాపింగ్ చేయించారు: బండి సంజయ్

- సిట్ విచారణ సీరియల్‌లా సాగుతోందని ఎద్దేవా
- సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని ఆగ్రహం
- కేసీఆర్ దారుణాలతో కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని విమర్శ
- కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం లేదని వ్యాఖ్య



హైదరాబాద్: సిరిసిల్లను కేంద్రంగా చేసుకొని బీఆర?స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అక్రమంగా ఫోన్లను ట్యాపింగ్ చేయించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్? మాదిరిగా సాగుతోందని ఎద్దేవా చేశారు. కరీంనగర్?లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన దారుణాల వల్ల కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవని అన్నారు. అవినీతి, అక్రమ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. దేశ భద్రత కోసం కూడా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుంటుందని, దానికి తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి ఏమాత్రం సంబంధం లేదని అన్నారు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జిల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో మంచి అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కానీ వారికి ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా విచారణ జరిపే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకునే వాళ్లమని అన్నారు. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ విషయంలో అమెరికా కీలక నిర్ణయం

- డబ్ల్యూహెచ్‌ఓ నుంచి వైదొలుగుతున్నట్లు తెలిపిన అమెరికా
- నిధులు నిలిపివేస్తున్నట్లు అమెరికా వెల్లడి
- సంస్థకు 260 మిలియన్ డాలర్లు బకాయి పడిన అమెరికా




న్యూఢిల్లీ : కరోనా మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలు చేయడంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) విఫలమైందని ఆరోపిస్తూ అమెరికా ఆ సంస్థ నుంచి వైదొలిగింది. ఈ మేరకు అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇక నుంచి డబ్ల్యూహెచ్‌ఓకు అమెరికా నుంచి వెళ్లే అన్ని రకాల నిధులను నిలిపివేస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల నుంచి తమ దేశ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు తెలిపింది. బ్ల్యూహెచ్‌ఓ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు అమెరికా స్పష్టం చేసింది. అయితే, పరిమిత పరిధిలో డబ్ల్యూహెచ్‌ఓతో కలిసి పని చేయడానికి అవకాశం ఉంటుందని అమెరికా ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ సంస్థ నుంచి వైదొలుగుతామని పలుమార్లు హెచ్చరించారు. తాజాగా, అమెరికా అధికారికంగా డబ్ల్యూహెచ్‌ఓ నుంచి వైదొలుగుతూ కీలక నిర్ణయం తీసుకుంది.

**డబ్ల్యూహెచ్‌ఓకు బకాయిపడిన అమెరికా**

డబ్ల్యూహెచ్‌ఓ నుంచి వైదొలిగే సమయానికి అమెరికా ఆ సంస్థకు భారీ మొత్తంలో బకాయి పడింది. 260 మిలియన్ డాలర్ల బకాయిలను అమెరికా డబ్ల్యూహెచ్‌ఓకు చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.2,382 కోట్లు. ఈ బకాయిని పూర్తిగా చెల్లించే వరకు డబ్ల్యూహెచ్‌ఓ నుంచి అమెరికా ఉపసంహరణ పూర్తి కాదని ఆ సంస్థ అధికారులు పేర్కొన్నారు. అయితే, సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలు చెల్లించాలనే నిబంధన ఏమీ లేదని అమెరికా అధికారులు స్పష్టం చేశారు.

## రామానంద ట్రస్ట్ సహకారంతో టిబి రోగులకు ఆహార కిట్లు




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 23: బాపట్ల జిల్లా నేషనల్ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రాం , ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో టిబి రోగులకు 200 పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంటు సభ్యుడు టి. కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డా. వి. వినోద్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. విజయమ్మ, అదనపు డీఎంహెచ? డీఎల?టీఓ డా. వి. సోమల నాయక్, రామానంద ట్రస్ట్ సభ్యులు డా. శ్రీకాంత , ఇతర జిల్లా అధికారులు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ టిబి రోగులకు వైద్య చికిత్సతో పాటు పోషకాహారం అందించడం చాలా ముఖ్యమని, సమాజంలోని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని తెలిపారు. టిబి నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా టిబి రోగులకు మానసికంగా, శారీరకంగా మద్దతు లభిస్తుందని అధికారులు తెలిపారు.

# పట్టుదలకు ప్రతిరూపం...నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం.... లోకేష్

## బాపట్ల లో అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు









**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 23:** పట్టుదలకు ప్రతిరూపం..నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం.... నేటి యువతకు ఆదర్శం.... నేటి భవిష్యత్తు ఆశాకిరణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. శుక్రవారం బాపట్ల నియోజకవర్గంలో లోకేష్ జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. బాపట్ల నియోజకవర్గంలోని హైదర్ పేట నుండి కర్లపాలెం వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం కర్లపాలెం బస్టాండ్ వద్ద తెదేపా నాయకులు ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల -చీరాల రోడ్డు లో కంకటపాలెం అడ్డరోడ్డు నుండి కమ్మ కళ్యాణమండపం వరకు భారీగా ర్యాలి వహించారు. బాపట్ల కమ్మ కల్యాణ మండపం వద్ద నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే నియోజకవర్గంలోని పలుచోట్ల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పెద్ద ఎత్తున నిర్వహించారు. నారా లోకేష్ అభిమానులు, తెలుగు యువత భారీ ర్యాలీ నిర్వహించి భారీ ర్యాలీ నిర్వహించి ఆయన జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వెదుళ్లపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువగళం సారథి, నవ శాఖానికి వారధి,కార్యకర్తల రక్షకుడు,నేటి యువతరానికి స్ఫూర్తి, భవిష్యత్తు తరాలకు భరోసా,?తాత తేజం, తండ్రి నైజం పుణికి పుచ్చుకున్న యువ నాయకులు , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఎప్పుడు గెలవని నియోజకవర్గాన్ని ఎంచుకొని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మార్చి, తన పైన విసిరిన రాళ్ళను మెట్లుగా మార్చి విజేతగా నిలిచిన సిసలైన లీడర్ లోకేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ ,మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల శివ, సీనియర్ టిడిపి నాయకులు తాతాజయప్రకాష్ నారాయణ, మందపాటి ఆంధ్రయ, గిరిజరాణి, జనసేన నాయకులు విన్నకోట సురేష్, పమిడి భాస్కరరావు, ఫరీద్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# వేమూరులో ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకలు



**రాయల్ జర్నలిజం (వేమూరు), జనవరి 23:** యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో నక్క ఆనంద్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ నేతలు తొలి సేవా, సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 288 మంది రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వాహకులు రక్తదాన శిబిరంలో పాల్గొని నమూనాలు సేకరించారు. అదేవిధంగా విద్యార్థులకు పెన్నులు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో కేకును కట్ చేసి లోకేష్ కు నియోజకవర్గం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ యువనేత రాష్ట్ర భవిష్యత్ తరం నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతకు ఆదర్శవంతంగా నిలిచే నాయకుడు లోకేష్ బాబు అని ఆయన నేతృత్వంలో పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం లభించే విధంగా ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రిగా ఆయన చేపడుతున్నటువంటి కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నారని తద్వారా 20 లక్షల మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు లోకేష్ చూపిస్తున్నటువంటి చొరవ ఆదర్శనీయమన్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా, భవిష్యత్ తరాలకు వారధిగా మంత్రి లోకేష్ పనిచేస్తున్నారని ఆనందబాబు తెలియజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తోడుగా మంత్రి నారా లోకేష్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మొన్న ప్రతిపక్ష నేత జన్మదిన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు చేపట్టిన వేడుకలు రప్పా రపా అంటూ జంతువులను నడిబజార్లో జంతువు వద్ద చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అదే రీతిలో పార్టీ నాయకత్వం కూడా క్రమశిక్షణతో కూడినటువంటి కార్యక్రమాలే చేపడతాయని దానికి శుక్రవారం లోకేష్ జన్మదిన సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. జన్మదినాన్ని జరుపుకుంటున్న నారా లోకేష్ బాబుకు వేమూరు నియోజకవర్గం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, టిడిపి నేతలు జొన్నలగడ్డ విజయబాబు, డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, తూనుగుంట్ల సాయిబాబా, గాజుల వెంకటసుబ్బయ్య, మైనేని మురళీకృష్ణ, దండే సుబ్బారావు, ఉక్కుర్తి నాగయ్య, వాక శేషుబాబు, కొత్తపల్లి రవీంద్రబాబు, శివారెడ్డి, ఎల్లారెడ్డి, మన్నే పసి, వేల్పుల రవి ప్రసాద్, షేక్ అనీఫ్, దోప్పలపూడి సుధాకర్, కొల్లూరు నాగ శ్రీధర్, సర్పంచులు కూచిపూడి రత్నకుమారి, వేమూరి శేషుబాబు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ లే ఔట్ల ప్లాట్లు క్రమబద్ధీకరణకు అదనపు గడువు



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 23 : బాపట్ల పురపాలక సంఘ పరిధిలో జూన్ 30, 2025 లోపు ఏర్పాటైన అనధికార, అక్రమ లే ఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి దరఖాస్తులు అందించడానికి మరో 3 నెలలు కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్టీ నం. 49 ద్వారా పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, అర్హత కలిగిన ప్లాట్ల కొనుగోలుదారులు, లే అవుట్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని అనధికార లే అవుట్ లను ప్రణాళిక చట్రంలోకి తీసుకురావడం కోసం, ప్రణాళికాబద్ధమైన పట్టణ వృద్ధిని నిర్ధారించడమనే లక్ష్యాన్ని సాధించడానికి ఎల?ర?స్ పథకం అమలుకు దరఖాస్తులను అందించడానికి ఈ ఏడాది ఏప్రిల్ 23 వరకు గడువుని ప్రభుత్వం పొడిగించిందని తెలిపారు. బాపట్ల పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు అనంతరం అనధికార లే అవుట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ద్విచక్రవాహనములు నడిపేవారందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి







రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 23 : అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు రహదారి నియమాలు పాటించాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ హై స్కూల్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ఏర్పాటుచేసిన వాక్థాన్ కార్యక్రమంలో యం.పి, ఎమ్మెల్యే లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యం పి. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అనుకోకుండా జరిగే ఈ రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లైసెన్స్ పొందేవరకు వాహనాలను నడపవద్దని విద్యార్థులను కోరారు. ఎక్కువగా ప్రమాదాలకు గురి కావడం వలన వారి పిల్లలు అనాథలు అవుతున్నారని రెస్పాన్సిబుల్ డ్రైవింగ్ చెయ్యాలని అన్నారు. అధిక స్పీడు తో వాహనాలను నడపడం ప్రమాదాలకు కారణమౌతుందన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ద్విచక్రవాహనములు నడిపేవారందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రమాదాలలో హెడ్ ఇంజురీస్ వల్ల యువత ఎక్కువగా ప్రాణాలను కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా మరియు పోలీస్ శాఖలకు సూచించారు. ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్టు ధరించాలని, సెల్ ఫోను మాట్లాడుతూ వాహనాలను నడపడం తగదని అన్నారు. రూల్స్ పాటించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ రూల్స్ ను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం చివరిలో ఎం.పి విద్యార్థుల చే రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి, డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ ఎస్.విజయమ్మ, మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి, ఆర్.టి.సి ఆర్.ఎం. సి హెచ్.విమల, టౌన్ సి.ఐ రాంబాబు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ మరియు అగ్రికల్చరల్ కాలేజ్ విద్యార్థులుపాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు టీకాలు



**రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 23:**
రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో స్థానిక రోటరీ భవన్లో బాలికల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు ఉచితంగా టీకాలు వేయించినట్లు రోటరీ సభ్యులు తెలిపారు. శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల 9 నుండి 14 సంవత్సరాల లోపు ఉన్న 762 మంది విద్యార్థినిలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ టీకా అందించినట్లు పేర్కొన్నారు. ఈ టికా ఆరు రకాల క్యాన్సర్ నివారణకు ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీజీ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, డీజీండ్ కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, ఏజి నాగబైరు శ్రీనివాసరావు, అనిల్ హరనాధికా, రీజనల్ వ్యాక్సిన్ చైర్మన్ కొల్లా సాంబశివరావు , సిరం కంపెనీ మేనేజర్ చిరంజీవి, పారామెడికల్ సిబ్బంది యాజమాన్యం టి. గోవర్ధన్ రెడ్డి, రోటరీ అధ్యక్షుడు కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు , సభ్యులు భవనం రాజగోపాల్ రెడ్డి , ఏ బి జి కే రెడ్డి , కోట శ్రీనివాసరావు , కొల్లా నరేంద్ర కుమార్, పోలిశెట్టి చంద్రశేఖర రావు ,నాగుబడి సుబ్బారావు, తేళ్ళ రమేష్ చంద్ర ,కాల్వ సత్యనారాయణ , కొల్లాసుబ్బారావు ,ఎల్ లక్ష్మణరావు , వివిధ పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థినిలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# పేదరిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి

- సూర్యలంక బీచ్ రూ.97కోట్లతో అభివృద్ధి
- జిల్లాలోని 12 బీచ్ ల అభివృద్ధి కొరకు రూ.1,000 కోట్లతో మాస్టర్ ప్లాన్
- జిల్లాలో రూ.6,000 కోట్లతో జాతీయ రహదారులు నిర్మాణం
- బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్

**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 23:**
పేదరిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, ప్యానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. జిల్లా అభివృద్ధిపై సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో కమిటీ ఛైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన జరిగింది. కేంద్రం నిధులతో అమలయ్యే సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.బాపట్ల జిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధిలోకి రానుందని, లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ చెప్పారు. సూర్యలంక బీచ్ రూ.97కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలోని 12 బీచ్ ల అభివృద్ధి కొరకు రూ.1,000 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించి ఎకో టూరిజంకు నివేదించామని, త్వరలో మంజూరు కానున్నాయన్నారు. దీంతో అత్యధికంగా ఉపాధి పెరుగుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి ఓడరేవుకు కేవలం నాలుగు గంటల్లో పర్యాటకుల రావడానికి జాతీయ రహదారి నిర్మిస్తుండగా, 98 శాతం పూర్తయింది అన్నారు. ఇప్పటికే ఉత్తర భారత దేశంలో ఎక్కడాలేని గ్రీన్ ఫీల్డ్ ఆరు లైన్ల జాతీయ రహదారి మన జిల్లాకే మంజూరయ్యేలా కృషి చేశామని, గుంటూరు నారాకోడూరు నుంచి నిజాంపట్నం ఓడరేవు వరకు ఈ రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. జిల్లాలో రూ.6,000 కోట్లతో జాతీయ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. రూ.ఎనిమిది వేల కోట్లతో రైల్వే లైన్ పనులు మంజూరు చేపించగా పనులు ఒక్కొక్క దశలో ఉన్నాయన్నారు. రేపల్లె నుంచి తెనాలి వరకు పనులు జరుగుతున్నాయని, విజయవాడ నుంచి గూడూరు వరకు నాల్గొవ రైల్వే లైన్ డిపిఆర్ సిద్ధమైందన్నారు. నూతనంగా రైల్వే లైన్ కావాలని బాపట్ల నుంచి మార్కాపురం వరకు, రేపల్లె నుంచి బాపట్ల వరకు, నిజాంపట్నం నుంచి బాపట్లకు కొత్త రైల్వే లైన్ వేయాలని కేంద్రాన్ని కోరగా సానుకూలంగా స్పందించిందన్నారు. అక్షరాస్యతలో తక్కువగా ఉన్న జిల్లాను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కృష్ణ ప్రసాద్ చెప్పారు. 28శాతంగా ఎస్సీ, ఎస్టీలు ఉన్న జిల్లాలో పేదరికాన్ని రూపుమాపడానికి, జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఎన్నో పథకాల ద్వారా ఆయా శాఖలకు నిధులను జిల్లాకు కేటాయిస్తుండగా ఎందుకు ఖర్చు పెట్టడం లేదని వివిధశాఖల అధికారులను నిలదీశారు. జిల్లాను ముందుకు తీసుకు వెళ్లడానికి, పేదల సంక్షేమం కొరకు అధికారులు సృజనాత్మకంగా ఆలోచించి స్ఫూర్తితో పని చేయాలన్నారు. రానున్న రెండు నెలలలో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా లక్ష్యాలను ఎలా చేరుకుంటారని అసహనం వ్యక్తం చేశారు. డ్వామా ద్వారా గ్రామాలలో సిసి రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి 1600 పనులు గుర్తిస్తే నిధుల వివరాలు లేకుండా నివేదికలో అన్ని తప్పులు ఉన్నాయని, వీటిని సమీక్షకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కేవలం నిరుపేదలైన కూలీలకు మాత్రం రూ.180 కోట్లు కూలీ డబ్బులు ఇవ్వాలని లక్ష్యం కాగా రూ.174 కోట్లు ఖర్చు చేశామని చెప్పడం ఏమిటన్నారు. నిధుల కేటాయింపు, అధికారికంగా మంజూరు, వినియోగం, బిల్లుల చెల్లింపు, మిగులు, పెండింగ్ పనులు వివరాలు లేకుండా అధికారులు రావడం ఏమిటని నిలదీశారు. పంచాయతీ రాజ్ ద్వారా నరేగా కింద 980 పనులకు రూ.216.06 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 16.5 శాతం పనుల పురోగతి లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.116 కోట్ల నిధులు జిల్లాకు కేటాయించగా, కేవలం రూ.17.24 కోట్ల పనులు బిల్లులు చేసి రూపాయి కూడా చెల్లించకపోవడం ఏమిటని నిలదీశారు. ఉపాధి హామీ పథకం కింద రూ.కోట్ల నిధులు మంజూరైనప్పటికీ పనులు చేయకుండా, నిరుపేదలకు ఉపాధి పని చూపకుండా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర నిధులు వస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితం కానరావడం లేదని, అధికారుల పనితీరులో మార్పు రావాలని సూచించారు. జల జీవన్ మిషన్ కింద 619 పనులకు గాను రూ.159కోట్ల నిధులు ఇవ్వగా, ఇప్పటివరకు 323 పనులు మాత్రమే చేయడం ఏమిటని




పార్లమెంట్ సభ్యులు ప్రశ్నించారు. కేవలం రూ.39.96 కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన పనులు రెండు నెలల్లో ఎలా పూర్తి చేస్తారని ఆర్ డబ్ల్యూఎస్ ఎస?ని నిలదీశారు. అలాగే స్వచ్ఛభారత్ కింద 2,63,174 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 10,039 మరుగుదొడ్లు మంజూరు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెండింగ్ పై అధికారుల నుంచి సమాధానం రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. బడి ఈడు పిల్లలు కచ్చితంగా పాఠశాలలోని ఉండాలని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. జిల్లాలో 1,478 మంది చిన్నారులు 12 శాతం డ్రాప్ అవుట్స్ ఉండడంపై ఆరా తీశారు. పిల్లలు బడి బయట లేకుండా విద్యా, మహిళ శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఐటిఐ కళాశాలలు ఏర్పాటుచేసి యువతలో నైపుణ్యాలకు మెరుగులు దిద్దాలన్నారు. నైపుణ్యం ఉన్న కూలీలకు డిమాండ్ ఉందని, ఆ దిశగా వారికి మార్గం చూపాలన్నారు. డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్ కావాలని కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారిని కోరగా మంజూరుకు సిద్ధంగా ఉన్నారని, స్థలం కేటాయిస్తే వేలాదిమందికి ఎంతో ప్రయోజనం, ఉపాధి ఉంటుందన్నారు. జవహర్ నవోదయ పాఠశాల కావాలని పార్లమెంట్లో అడిగానని, త్వరలో మంజూరు కానుందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అధికారులు పూర్తిగా అరికట్టాలని తెన్నేటి కృష్ణ ప్రసాద్ కోరారు. గడిచిన మూడేళ్లలో అక్రమ తవ్వకాలపై రూ.52 కోట్లు జరిమానా విధించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. మూడు మున్సిపాలిటీలలో అమృత్-2 కింద నీటి ట్యాంకులు అభివృద్ధికి రూ.96.45 కోట్లు విడుదలయ్యాయన్నారు. ప్రస్తుతం పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా పనులకు టెండర్లు పిలువగా, టెండర్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బాపట్ల మున్సిపాలిటీలో భూగర్భ మురిగినీటి కాల్వల నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. నిత్యవసర సరుకుల పంపిణీ, పౌష్టికాహార పంపిణీ, వైద్య ఆరోగ్యశాఖ అమలు తీరు, పాల ఉత్పత్తులు పెంచడం, ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖలలో అమలయ్యే పథకాలు, పింఛన్ పథకాలు, పశుసంవర్ధక, చేనేత సంక్షేమ శాఖల పనితీరుపై ఆయన సమీక్షించారు. రైతుల నుంచి 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎం ఎస్ ఎం ఈ పార్కుల నిర్మాణం, పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. క్షయ, హెచ?వి బాధితులకు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, గుంటూరు డిప్యూటీ సీఈవో కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు

రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 23:
చీరాల ఎన?ర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా హైస్కూలు గ్రౌండ్ నందు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 60 మంది పేదవారికి దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం వసంత పంచమిని పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైస్కూలులో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహానికి పూజ చేసి హైస్కూల్లోని 80 మంది 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, శీరాం రమేష్, డా. దేగల శ్రీనివాస్, మద్దుల నాగేశ్వరరావు, వీరాంజనేయులు, రమణారావు, సుధాకరరావు, చెంగలరాయుడు, రామబ్రహ్మం, నారాయణరావు, ఉమామహేశ్వరరావు, ఓల్డ్ స్టూడెంట్స్ సభ్యులు పాల్గొన్నారు.



# పశువులకు వ్యాధి సోకకుండా టీకాలు వేయించుకోవాలి



**రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 23:** పశువులకు వ్యాధులు సోకకుండా సకాలంలో టీకాలు వేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడి మాధవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ సౌజన్యంతో శుక్రవారం ఉచిత పశు వ్యాధి శిబిరంను గొల్లపూడి గ్రామంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఒంగోలు సెమన్ బ్యాంక్ ఈవో మురళి, అరుసుమల్లి పీడీసీసీ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో మేలు జాతి దూడల ర్యాలీ, ప్రదర్శన కార్యక్రమం జరిగింది. దూడలను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను రైతులకు అందించడం జరిగింది. అన్నంబొట్లవారి పాలెం,కారంచేడు పశువైద్యశాల డాక్టర్స్ అరుణ, భాగ్యరాజ్ పశువులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. గేదెలకు, దూడలకు జీవాలకు నట్టల నివారణ మందులు ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో రైతు సోదరులందరూ తమ పశువులకు మేలు జాతి సెమెన్ ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరు కూడా త్రిబుల్ ఎస్ సెమెన్ వీర్యాన్ని ప్రభుత్వం రైతులకు అతి తక్కువ ధరకే రూ. 150 కు సరఫరా చేస్తున్నారు. రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో పశుపోషకులు,పశు వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి



రాయల్ జర్నలిజం (యద్దనపూడి), జనవరి 23:
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని ఎంఈఓ చిలుకూరు గోపి అన్నారు. శుక్రవారం మండలంలోని యనమదల ప్రాథమిక పాఠశాలలో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. వసంత పంచమి సందర్భంగ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫాం, బూట్లు, బ్యాగు , పుస్తకాలతో కూడిన కిట్ ను ఉచితంగా అందజేయటంతో పాటు నిపుణులయిన టీచర్లతో మంచి బోధనను అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పి. శ్రీనివాసరావు, బి. నగరాజకుమారి, మేరీ సుధ , పి.లక్ష్మీ భవాని, కొర్రపాటి రాణి, కే-మస్తాన్ రావు , జ్యోతి కుమారి, పి.లీలారాణి , అంగన్ వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిట్కో గృహాలు పనులు వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించాలి

## టిట్కో గృహ సాధన సమితి అధ్యక్షుడు సత్యనారాయణ



రాయల్ జర్నలిజం (రేపల్లె), జనవరి 23:
రేపల్లె పట్టణంలోని టిట్కో గృహాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు గృహాలను పంపిణి చేసి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చాలని టిట్కో గృహ సాధన సమితి అధ్యక్షుడు పి.సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక తాలూకా కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన లబ్దిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 8 సంవత్సరాల క్రితం టిట్కో గృహాలను నిర్మించి పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పేదలు ఎంతో ఆశతో టిట్కో ఇంటి కోసం దరఖాస్తులు చేసుకుని లబ్దిదారుని వాట ధనం చెల్లించడం జరిగిందని ఆయన చెప్పారు. సంవత్సరాలు గడుస్తున్న గృహ నిర్మాణ పనులు పూర్తి కాక పోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం టిట్కో గృహాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్దిదారులకు గృహాలను పంపిణి చేయాలన్నారు. సమావేశంలో సాధన సమితి కార్యదర్శి జానం మురళీ కృష్ణ, సహయ కార్యదర్శి కొడాలి సాంబశివరావు, ఉపాధ్యక్షులు గోగినేని చంద్రశేఖరరావు, శాసన పాములు, జాలయ్య, షేక్? ఖాధర్? వలి, పి.నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన గోగినేని రామాంజనేయులు



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 23:** బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా గోగినేని రామాంజనేయులు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. గతంలో బాపట్ల డీఎస్పీగా విధులు నిర్వహించిన గోగినేని రామాంజనేయులు ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ క్రమంలో ఆయనను బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా నియమిస్తూ గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మేడారం భక్తులకు షాకిస్తున్న వ్యాపారులు.. భారీగా పెరిగిన బెల్లం ధరలు



హైదరాబాద్:మేడారం జాతరకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో బెల్లం ధరలు అమాంతం పెరిగాయి. భక్తులు మొక్కుల కోసం బెల్లం కొనుగోలు చేస్తుండటంతో వ్యాపారులు సిండికేట్?గా ఏర్పడి ధరలను భారీగా పెంచారు. కిలో బెల్లం ధరను రూ.20 వరకు పెంచారు. అలానే తక్కువ ధరకే బెల్లం అంటూ నాసిరకం బెల్లం భక్తులకు అంటగడుతున్నారనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో అధికారులు నిఘా పెంచారు. గుడుంబా తయారీదారులకు బెల్లం తరలింపు జరగకుండా తనిఖీలు ముమ్మరం చేశారు.మేడారం జాతరకు సమయం దగ్గర పడింది. జనవరి 28 నుంచి 31 వరకు వనదేవతల జాతర జరుగుతుంది. అమ్మలను దర్శించుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. కోటి మందికి పైగా భక్తులు దర్శనం చేసుకుంటారని భావిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు కేటాయించిన సంగతి తెలిసిందే. అలాగే ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా త్వరగా దర్శనం చేసుకొని రావాలనుకునే వారి కోసం హెలికాప్టర్ సేవలు కూడా ప్రారంభించారు. కానీ వీటి ధరలు భారీగా ఉన్నాయి.మేడారం జాతర అనగానే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది బంగారం.. అదే బెల్లం. సమ్మక్క, సారలమ్మలకు భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకుంటారు. ఈ క్రమంలో ప్రస్తుతం బెల్లానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఊరూరా బెల్లం అమ్మకాలు జోరుగా సాగుతుండగా, వ్యాపారులు సిండికేట్?గా ఏర్పడి బెల్లం ధరలను భారీగా పెంచారు. అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడానికి ఇంటికి 10 కిలోలకు తగ్గకుండా బెల్లం కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు బెల్లం అమ్మకాలపై నిఘా పెంచారు. గుడుంబా తయారీదారులు బెల్లాన్ని భారీగా తరలించే అవకాశం ఉండటంతో తనిఖీలు ముమ్మరం చేశారు.సమ్మక్క, సారలమ్మలను ప్రతి ఇంట్లో పసుపు, కుంకుమ రూపంలో పూజిస్తారు. అడవి తల్లులకు ప్రీతికరమైన బెల్లాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. అందుకే మేడారం జాతర సమీపిస్తున్న కొద్దీ బెల్లం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. జిల్లాలోని అనేక గ్రామాల్లో చిన్నపాటి మేడారం జాతరను తలపించేలా వేడుకలు జరుగుతున్నాయి. భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏటా ఘనంగా జాతర నిర్వహిస్తారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు బెల్లంతో మొక్కులు చెల్లించుకుంటారు. దీంతో కిరాణా షాపులన్నీ బెల్లం కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. దీన్ని అవకాశంగా చేసుకుని భారీగా లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో.. బెల్లం వ్యాపారులు సిండికేట్?గా ఏర్పడ్డారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు టేకుమట్ల, కాటారం, రేగొండ మండలాల్లో పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి టన్నుల కొద్దీ బెల్లాన్ని దిగుమతి చేసుకుని అమ్ముతున్నారు. నెల రోజుల క్రితం కిలో బెల్లం ధర రూ.45 ఉండగా, ప్రస్తుతం రూ.55 నుంచి రూ.60 వరకు పెంచి అమ్మకాలు చేస్తున్నారు. మింట్ బెల్లాన్ని రూ.50 నుంచి రూ.55 వరకు విక్రయిస్తున్నారు.ఇదిలా ఉంటే కొందరు వ్యాపారులు తక్కువ ధర ఆశ చూపి నాసిరకం బెల్లాన్ని అమాయక భక్తులకు అంటగడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. నాసిరకం బెల్లం అమ్మకాలపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు భక్తులు వాపోతున్నారు. బుధ, గురువారాల్లో వ్యాపారులు చెప్పిందే రేటుగా నడుస్తోందని వారు అంటున్నారు. ఆరోపణల నేపథ్యంలో అధికారులు బెల్లం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

# రూ.80వేలు పెట్టి చిలుకను కొనుక్కొచ్చాడు.. యజమానికి షాకిచ్చిన చిలుక.. పాపం ఇలా జరిగిందేంటి



అమరావతి :కోనసీమ జిల్లాలో ఓ వ్యక్తికి చెందిన ఖరీదైన చిలుక అదృశ్యమైంది. మూడేళ్లుగా ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న 'చార్లి' అనే చిలుక, సంక్రాంతి పండుగనాడు పంజరం నుంచి బయటకు వచ్చి ఎగిరిపోయింది. రూ.80 వేలు పెట్టి కొన్న ఈ చిలుక మనుషుల మాటలను అనుకరించి ఆకట్టుకుంది. ఉన్నట్టుండి పంజరంలో నుంచి ఈ చిలుక ఎగిరిపోవడంతో.. దాని యజమాని దొరబాబు తీవ్ర మనోవేదనతో పోలీసులను ఆశ్రయించాలని నిర్ణయించుకు న్నారు.ఆయనకు పక్షులంటే చాలా ఇష్టం.. మంచి చిలుకను కొనుక్కుని పెంచుకోవాలని ఆశ కలిగింది. మూడేళ్ల క్రితం ఓ చిలుకను ఇంటికి తీసుకొచ్చాడు.. ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాడు. ఆ చిలుక కూడా ముద్దు, ముద్దు మాటలతో ఆయనకు దగ్గరైంది. మనుషులు ఏ మాట్లాడినా ఆ మాటల్ని చిలుక అనుకరిస్తోంది. ఈ క్రమంలో మన చిలుకే కదా అలవాటైంది భావించాడు. ఇంతలో పంజరంలోని చిలుక బయటకు వచ్చింది.. తాపీగా అక్కడి నుంచి ఎగిరిపోయింది. మన చిలుకే కదా మళ్లీ వస్తుంది అనుకుంటే.. అది తిరిగి రాలేదు.. దీంతో లబోదిబోమంటున్నాడు ఆ బాధితుడు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ ఘటన జరిగింది.కొత్తపాలేనికి చెందిన బండారు దొరబాబుకు కాట్రేనికోనలో వస్త్రదుకాణం ఉంది. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లో ఈ చిలుకను కొనుగోలు చేశాడు. ఆయన సుమారు రూ.80 వేలు ఖర్చు పెట్టి ఈ చిలుకను కొనుగోలు చేశాడు.. ఈ చిలుకకు చార్లి అని పేరు పెట్టుకుని పిలుచుకుంటున్నాడు. కంటికి రెప్పలా చూసుకునేవాడు.. ఈ చిలుక మనుషుల మాటలను అనుకరిస్తూ అందరినీ అలరించేది.. మనుషుల మాటలను అచ్చం అలాగే పలకడం అందరినీ ఆశ్చర్యపరిచేది. ఈ క్రమంలో సంక్రాంతి పండుగ రోజున చిలుక అనుకోకుండి పంజరం నుంచి బయటకు వచ్చి ఎగిరిపోయింది.అప్పుడు వెళ్లిపోయిన చిలుక మళ్లీ వస్తుందని యజమాని దొరబాబు భావించాడు.. కానీ అది మాత్రం తిరిగి రాలేదు. ఈ చిలుక ఆచూకీ ఇప్పటి వరకు లభించకపోవడంతో ఆందోళనలో ఉన్నారు. ఈ పక్షి ప్రేమికుడు ఎంతో అపురూపంగా పెంచుకున్న తన చిలుక 'చార్లి' ఎగిరిపోవడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎంత వెతికినా చార్లి ఆచూకీ దొరకకపోవడంతో దొరబాబు తీవ్రంగా కలత చెందాడు.. లబోదిబోమంటున్నారు. మూడేళ్లుగా ఎంతో ప్రేమగా చిలుకను పెంచుకుంటున్నానని.. అది ఇలా వెళ్లిపోతుందని తాను అనుకోలేదంటున్నారు దొరబాబు. పోలీసులకు ఫిర్యాదు చేసి తన చిలుకను తిరిగి కనుగొనేందుకు సహాయం చేయమని కోరాలని నిర్ణయించుకున్నారట. పోలీసుల్ని కలిసి వారి సాయం తీసుకుంటానని చెబుతున్నారు దొరబాబు.

# ఏపీలో వారందరికి గుడ్‌న్యూస్.. ఒక్కొక్కరికి రూ.30వేలు, ఐదేళ్ల పాటూ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీధి వ్యాపారులకు శుభవార్త చెప్పింది. ఇకపై వారికి కూడా క్రెడిట్ కార్డులు అందుబాటులోకి వచ్చాయి. నెలకు రూ.25వేలు జీతం పొందే ఉద్యోగులకు మాత్రమే పరిమితమైన ఈ సౌకర్యం ఇప్పుడు వీధి వ్యాపారులకు కూడా లభిస్తుంది. డబ్బుల కోసం వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం రూ.30 వేల వరకు రుణ పరిమితితో క్రెడిట్ కార్డులు అందిస్తోంది. ఇది వారి వ్యాపారాలను మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి, ఆర్థికంగా అండగా నిలవడానికి ఎంతో ఉపయోగపడుతుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీధి వ్యాపారులకు తీపికబురు చెప్పింది.. వారికి కూడా క్రెడిట్ కార్డులు అందిస్తోంది. నెలకు రూ.25వేలు జీతం పొందే ఉద్యోగులకు మాత్రమే పరిమితమైన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు వీధి వ్యాపారులకు కూడా అందుబాటులోకి తెచ్చింది. వీధి వ్యాపారులు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ఈ మేరకు ప్రభుత్వమే రూ.30 వేల వరకు రుణ పరిమితితో క్రెడిట్ కార్డులు ఇస్తోంది. ఈ మేరకు తిరుపతి జిల్లాలో 7,020 మంది ఈ కార్డులు తీసుకునేందుకు అర్హత సాధించారు. అలాగే ఇది కేవలం క్రెడిట్ కార్డుల పంపిణీకే పరిమితం కాలేదు. చిరు వ్యాపారులకు రూ.13.70 కోట్ల బ్యాంకు రుణాలను కూడా ఇస్తున్నారు. ఈ క్రెడిట్ కార్డుల ద్వారా వీధి వ్యాపారులు తమ వ్యాపారాలను మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన బాధ తప్పుతుంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యం వ్యాపారులకు ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తుంది. తిరుపతి జిల్లాలో అర్హులైన 7,020 మందికి ఈ కార్డులను నేడు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు పాల్గొంటారు.వీధి వ్యాపారుల కోసం పీఎం స్వనిధి పథకం, ఏపీ మెప్మా కలిసి పనిచేస్తున్నాయి. ఈ పథకం ద్వారా, ఎటువంటి హామీ లేకుండా మొదటి విడతలో రూ.10 వేల రుణం ఎటువంటి పూచీకత్తు లేకుండా ఇస్తారు. ఇది చిన్న వ్యాపారులకు ఎంతో ఉపయోగపడుతుంది. రుణాన్ని సక్రమంగా తిరిగి చెల్లించిన వారికి రెండో విడతలో రూ.20 వేల వరకు, ఆ తర్వాత మూడో విడతలో రూ.50 వేల వరకు రుణం పొందే అవకాశం ఉంది. ఇది వ్యాపార విస్తరణకు తోడ్పడుతుంది. ముఖ్యంగా సకాలంలో రుణం చెల్లించే చిరు వ్యాపారులకు కేవలం 7 శాతం వడ్డీ మాత్రమే వర్తిస్తుంది. ఇది వారికి పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. అలాగే డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి, నెలకు రూ.120 క్యాష్?బ్యాక్ కూడా అందిస్తున్నారు. ఇది నగదు రహిత లావాదేవీలను పెంచుతుంది.చిరువ్యాపారులకు ప్రభుత్వం మూడు విడతల్లో రుణాలు అందిస్తోంది. మొదటి విడతలో రూ.15వేలు, రెండో విడతలో రూ.25వేలు, మూడో విడతలో రూ.50వేల వరకు రుణం తీసుకోవచ్చు. ఈ రుణాలను సకాలంలో తిరిగి చెల్లించిన వారికి 7 శాతం వడ్డీ రాయితీతో పాటు క్రెడిట్ కార్డు కూడా ఇస్తున్నారు. ఈ క్రెడిట్ కార్డుతో వ్యాపారులు రూ.10వేల నుంచి రూ.30వేల వరకు రుణం పొందవచ్చు. ఈ కార్డు ఐదేళ్ల వరకు చెల్లుతుంది. దీని ద్వారా 20 నుంచి 50 రోజుల వరకు వడ్డీ లేకుండా డబ్బు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా చిరువ్యాపారులు తమ వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చు.అంతేకాదు పీఎం స్వనిధి 2.నాలో భాగంగా.. మొదటి విడతలో రూ.15వేలు, రెండో విడతలో రూ.25వేలు, మూడో విడతలో రూ.50 వేల రుణం పొందవచ్చు. సక్రమంగా చెల్లించిన వారికి 7 శాతంవడ్డీ రాయితీతో పాటు అదనంగా క్రెడిట్?కార్డు సదుపాయం కల్పిస్తున్నారు. క్రెడిట్? కార్డును పొందిన చిరువ్యాపారులు తొలుత రూ.10 వేలు నుంచి రూ.30 వేల వరకు రుణపరిమితి ఉంటుంది. ఐదు సంవత్సరాలు చెల్లుబాటయ్యే కార్డు ద్వారా 20 నుంచి 50 రోజుల వడ్డీ లేని కాలపరిమితి ఉంటుంది.

# తిరుమలలో అలరించిన డ్రమ్స్ శివమణి.. నాదనీరాజనం వేదికపై అదరగొట్టారు



